తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
28 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 84
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మహిళగా కవితకు ఆ హక్కు ఉంది

- చారణకు మరింత సమయం పట్టనుంది
- అప్పీల్ చేసుకున్న వ్యక్తి కస్టడీలో ఉండాల్సిన అవసరం లేదు
- తేల్చి చెప్పిన ద్విసభ్య ధర్మాసనం

న్యూఢిల్లీ,
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసిన క్రమంలో ఇరువర్గాలు గట్టిగానే వాదించాయి .మనీల్యాండరింగ్ చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్ 45 ప్రకారం .. బెయిల్‌కు కవిత అర్హురాలు అని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, -మిగతా 2 లో



## కర్ణాటకలో మరొకసారి కుర్చీలాట

- సిద్దరామయ్యను దించే ఎత్తులు
- అస్థిరపరిచే కుట్రలో బిజెపి
- చాపకింద నీరులా యత్నాలు

తరంగాలు-బెంగళూరు,
కర్ణాటకలో మరొకసారి సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. గవర్నర్‌ను ఉపయోగించి బిజెపి చాపకింద నీరులా పావులు కదుపుతోంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలో పడింది. సిద్దరామయ్య ఎంతగా బలహీనపడితే డికె శివకుమార్ అంతగా బలపడతారు. తాను కోరుకున్న సిఎం కుర్చీని దక్కించు కుంటారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సిఎం పదవిపై తొందరపడి నిర్ణయం తీసుకునే పరస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం లేదు. ఎందుకంటే ఇది పార్టీలో తీవ్ర ప్రభావం చూపగలదన్న భయంలో ఉన్నారు. కర్నాటకలో ఏమాత్రం మార్పునకు మొగ్గ చూపినా దాని ప్రభావం వెంటనే తెలంగానపై పడుతుంది. ఇక్కడా మార్పు కోసం పోరాడేందుకు అనేకులు సిద్దంగా -మిగతా 2 లో


## 17 నుంచి పది రోజుల పాటు

# ప్రజాపాలన..



- హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ
- ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం
- గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలుహైదరాబాద్,
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన -మిగతా 2 లో



## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

### రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బీజేపీ

న్యూఢిల్లీ,
రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21వరకు నామినేషన్లు స్వీకరించగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు, తెలంగాణ -మిగతా 2 లో



## రాజముద్రనే మార్చేస్తారా ?

### ఇది అధికారికమా..అనధికారికమా
### వరంగల్ ఫ్లెక్సీపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్,
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన కకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి -మిగతా 2 లో





## ఎమ్మెల్సీ కవితకు బెయిల్

- ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు
- దర్యాప్తు పూర్తి కావడంతో బెయిల్‌కు అర్హురాలు
- సుప్రీం ద్విసభ్య ధర్మాసం వెల్లడి

తరంగాలు-న్యూఢిల్లీ,
మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య -మిగతా 2 లో

## రాజకీయ చదరంగంలో

# హైడ్రా పావుగా మారదు



- ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టం
- హైడ్రా కమిషనర్‌ను కలిసిన బిజెపి కార్పోరేటర్లు
- జన్వాడ ఫామ్‌హౌజ్‌లో ఆక్రమణలపై అధికారుల తనిఖీలు
- ఆక్రమణదారులు ఒవైసీ, మల్లారెడ్డి అనేది చూడం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం

తరంగాలు-హైదరాబాద్,
రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారదలుచుకోలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఆక్రమణదారులు ఒవైసీ, మల్లారెడ్డి అనేది చూడం. విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తాం. చెరువులను ఆక్రమించి కళాశాల భవనాలు కట్టడం వాళ్ల పొరపాటు అయి ఉండొచ్చు. ఎఫ్‌టీఎల్ అనేది ముఖ్యమైన అంశమే, దానికంటే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం. ఒవైసీ, మల్లారెడ్డి లాంటి వ్యక్తుల కళాశాలలకు సమయం ఇస్తాం. పార్టీలకు అతీతంగా మా చర్యలు ఉంటాయి. ధర్మసత్రమైనా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే -మిగతా 2 లో



## వచ్చే నెలలో జిఎస్టీ కౌన్సిల్ సమావేశం

### పన్ను రేట్లలో హేతుబద్దీకరణ ఉండదన్న నిర్మలమ్మ

న్యూఢిల్లీ,
వచ్చే నెల జరగబోయే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్ల హేతుబద్ధీకరణపై చర్చ ఉండబోతోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అయితే, పన్నులు, శ్లాబుల్లో మార్పులపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 9న 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుంది. విలాసవంత వస్తువులు, హానికారక ఉత్పత్తులపై పరిహార సెస్ అంశంపైనా -మిగతా 2 లో

## మహిళగా కవితకు ఆ హక్కు ఉంది

(మొదటి తరువాయి)

వీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మంగళవారం తీర్పును ఇచ్చింది. లిక్కర్ కేసులో దర్యాప్తు ముగిసిందని, కానీ విచారణ ముగిసేందుకు చాలా సమయం పడుతుందని ధర్మాసనం పేర్కొన్నది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని, అప్పీల్ చేసుకున్న వ్యక్తిని కస్టడీలో ఉంచాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్సీ కవిత అయిదు నెలలుగా జైలులో ఉన్నారని, కానీ ఈ కేసు విచారణ సమీప భవిష్యత్తులో పూర్తి అయ్యేటట్లు కనిపించడంలేదని, అనేక కేసుల్లో తీర్పు ఇచ్చిన తరహాలో.. విచారణ సమయంలో కస్టడీలో ఉంచడం శిక్షగా మారకూడదని సుప్రీంకోర్టు వెల్లడించింది. పీఎంఎల్‌ఏ లోని సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా ప్రత్యేక లబ్ది పొందేందుకు ఎమ్మెల్సీ కవిత అర్హురాలు అని కోర్టు తెలిపింది. 45(1) ప్రొవిజన్ మహిళలకు ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుందని కోర్టు స్పష్టం చేసింది. కవిత బెయిల్ పిటీషన్ కేసులో.. ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పీఎంఎల్‌ఏ కింద చదువుకున్న, ఆధునిక మహిళకు బెయిల్ ఇవ్వడం కుదరని ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీం తీవ్రంగా ఖండించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను చట్టంగా అనుమతించలేమని, చదువుకున్న మహిళలకు బెయిల్ ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదు అని, ఎంపీ అయినా, సాధారణ వ్యక్తి అయినా.. న్యాయం ఒకే విధంగా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పింది. పీఎంఎల్‌ఏ చట్టం విషయంలో హైకోర్టు జడ్జి తప్పుగా వ్యాఖ్యలు చేసినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. ఎమ్మెల్సీ కవితను బెయిల్‌పై రిలీజ్ చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.ం

## వచ్చే నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

(మొదటి తరువాయి)

ఇదే సమావేశంలో చర్చించనున్నట్లు విలేకరులతో అన్నారు. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందం మొదటి సమావేశం ఇటీవల జరిగింది. ఆ భేటీలో పన్ను శ్లాబుల్లో ఎటువంటి మార్పులు చేయొద్దని కొందరు సభ్యులు సూచించారు. దీంతో ప్రస్తుతానికి 5, 12, 18, 28 ట్యాక్స్ శ్లాబులు కొనసాగుతాయని, దీనిపై మరింత చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొన్ని వస్తువులపై రేట్ల మార్పిడి వల్ల కలిగే ప్రభావాన్ని మదింపు చేయడానికి ట్యాక్స్ ఆఫీసర్లతో కూడిన ఫిట్‌మెంట్ కమిటీకి అప్పగించినట్లు చౌదరి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం గురించి సీతారామన్ మాట్లాడారు. రేట్ల హేతుబద్ధీకరణపై చర్చించనున్నామని, కమిటీ ఆఫీసర్లు దీనిపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. తదుపరి సమావేశాల్లో దీనిపై నిర్ణయం వెలువడనుందని చెప్పారు. పరిహార సెస్సును కొనసాగించాలని కర్ణాటక నుంచి డిమాండ్ వచ్చింది. పరిహార సెస్‌ను కొనసాగించే అంశంపైనా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సీతారామన్ తెలిపారు.

## రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారదు

(మొదటి తరువాయి)

కూల్చేస్తాం. హైడ్రా నోటీసులు ఇవ్వదు.. కూల్చడమేనని రంగనాథ్ స్పష్టం చేశారు. నగరంలోని పలు చెరువులు, పార్కుల ఆక్రమణలపై మంగళవారం పలువురు భాజపా కార్పొరేటర్లు హైడ్రా కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలోని ఫామ్‌హౌస్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం నీటిపారుదల, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే నం.311 (311/7)లో 1210 చదరపు గజాల్లోని 3894 చదరపు అడుగుల మేర నిర్మించిన ఫామ్‌హౌస్ విషయంలో నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకోవాలని ఇటీవల హైకోర్టు హైడ్రాకు ఆదేశాలు జారీ చేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలుంటే నిబంధనల ప్రకారం నోటీసులివ్వాలని.. విక్రయ దస్తావేజు, అనుమతులు, ఇంటి పన్ను రసీదులన్నింటినీ పరిశీలించాక నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నీటిపారుదల, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. జన్వాడ ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించారనే ఆరోపణలు ఉన్నాయి.

## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

(మొదటి తరువాయి)

నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తుతం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామినేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండగా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్యసభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరియాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామేశ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజపా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీపీ–మహారాష్ట్ర–), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్యప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్–తెలంగాణ) ఉన్నారు.

# 17నుంచి పదిరోజుల పాటు ప్రజాపాలన

(మొదటి తరువాయి)

దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్‌లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్స్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కర్ణాటకలో మరొకసారి కుర్చీలాట

(మొదటి తరువాయి)

ఉన్నారు. అయితే సిద్దరమాయ్య కేసులను దృష్టిలో పెట్టుకుని సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. 'మూడా భూములు', 'వాల్మీకి కార్పొరేషన్', 'రాష్ట్ర వక్ఫ్ బోర్డు' ఇలా వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సిద్దరామయ్య సిఎం పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో సిద్దరామయ్యకు అధిష్టానం అండగా నిలవడంతో పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. లేకపోతే ఈ పాటికి కర్నాటకలో రచ్చ మొదలయ్యేది. సిఎం పదవి కోసం పోటీ రాజకీయాలు జరుగుతున్నా..అధిష్టాన అండతో పెద్దగా బయటపడడం లేదు. గతంలో లాగా ఇప్పుడు కాంగ్రెస్‌లో ధిక్కార రాజకీయాలు తగ్గాయి. కాంగ్రెస్‌లో ప్రతి చిన్న నిర్ణయానికి అధిష్టాన నిర్ణయంపై ఆధారపడతారు కనుక సిద్దరామయ్య కూడా ఏ పనిచేసినా అధిష్టానం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా వీరవిధేయత ప్రకటించినంత కాలం పదవికి ఢోకా లేదు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ముఖ్యమంత్రి నిర్ణయాలను, వ్యక్తిగత స్వేచ్ఛా నిర్ణయాలపై నిఘా పెట్టి ఎప్పటి కప్పుడు అధిష్టానానికి కొందరు సమాచారం చేరవేస్తూనే ఉంటారు. కర్ణాటకలో తాజా పరిణామాలతో కనీసం 15 నెలలు కూడా కాకముందే సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలోపడింది. ప్రస్తుతం ఇదే అదనుగా సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. కర్ణాటకలో సిఎం మార్పు త్వరలోనే జరుగునున్నట్లు పరిస్థితులు తెలుపుతున్నాయి. ఇదే అదనగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెరవెనక మంత్రంగాన్ని ప్రారంభించినట్లు తెలుస్తున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరూ డికె శివకుమార్ సిఎం అవుతారని అంచనాలు వేశారు. అయితే అధిష్టానం అనూహ్యంగా సిద్దరామయ్యను తెరమీదకు తెచ్చింది. సిఎం పదవిని కట్టబెట్టింది. దీనిపై డికె వర్గం ఎంఎల్‌ఎలు గుర్రుగా ఉన్నారు. కానీ, మెజారిటీ ఎంఎల్‌ఎలు మద్దతు సిద్దరామయ్యకు ఉండడంతో ఇంతకాలం సిఎం పదవికి ముప్పుకలగలేదు. డికెకు ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చి అధిష్టానం బుజ్జగించింది. మల్లికార్జున ఖర్గే లేదా మంత్రి జి పరమేశ్వర్‌కు కట్టబెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో డికె శివకుమార్ ఉన్నపళంగా సోమవారం రాత్రి జార్కిహోళిని కలిశారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్

(మొదటి తరువాయి)

ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరపున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. ఢిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్ళై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరపున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్ళై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

# రాజముద్రనే మార్చేస్తారా ?

(మొదటి తరువాయి)

పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ప్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కుని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఃూజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు.

# ట్రైనీ డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి







-మహిళలను రక్షించడంలో విపలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
-ఆర్ధిక వైద్య కళాశాల ప్రిన్సిపాల్ పై పూర్తి విచారణ జరిపించాలి
-వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్.
-పర్వతగిరి మండల్ ప్రధాన కార్యదర్శి ఎద్దు రాహుల్.

**తరంగాలు/పర్వతగిరి:** మంగళవారం రోజు పర్వతగిరి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోల్ కత్తా డాక్టర్ పై జరిగిన హత్యాచారం చేసిన నిందితులని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో, కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200 మంది విద్యార్థులతో ర్యాలీ తీయడం జరిగింది. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొన్నారు అనంతరంఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గత వారం ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలోని అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్‌కి గురిచేసింది అన్నారు,ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్,ఆస్పత్రిలో ట్రైనీ పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు, నైట్ డ్యూటీలో ఉన్న వైద్యురాలి మృతదేహం శుక్రవారం తెల్లవారుజామున కాలేజ్ సెమినార్ హాలులో కనిపించిందన్నారు,ఈ మృత దేహన్ని పోస్టుమార్టం చేసి చూస్తే నివేదికలో ఆమె పెదవులు, గొంతు, ముఖంపై గాయాలు ఉండటమే కాకుండా ఆమె కళ్ళు, నోరు, ప్రైవేట్ భాగాల నుంచి రక్తస్రావం అయినట్లు నివేదికలో తేలిందన్నిరు,ఇదే కాకుండా ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం గణనీయమైన స్థాయిలో కనిపించినట్లు పోస్టుమార్టం నివేదిక తెలిసిందన్నారు, ఈ విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వెల్లడించడం జరిగింది, కావున ఇది ముమ్మాటికి సామూహిక అత్యాచారామని అన్నారు, ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు నిర్లక్షం చేశారు, కావున సిబిఐ కి అప్ప జెప్పి వైద్యురాలు కుటుంబంకు న్యాయం చేసి,దోషిలను పట్టుకోని కఠినంగా శిక్షించాలి. ఈ సంఘటపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ ఆర్.జి. కర్ మెడికల్ కాలేజీ/ హాస్పటల్‌లో అగంతకులు నైట్ డ్యూటీలో ఉన్న ఒక మహిళా వైద్యురాలిని అత్యాచారం చేసి, హత్య గావించారు. ఈ సంఘటనలో కేవలం ఒకరో, ఇద్దరో వ్యక్తుల ప్రమేయం కాకుండా ఆ కాలేజీలో ఉన్నత స్థానాల్లో ఉన్న అధికారులు సంఘ వ్యతిరేక శక్తులో కుమ్మక్కై డ్రగ్స్, సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అని అన్నారు. నిషేధించిన డ్రగ్స్ వాడుతున్న కాలేజీ యజమాన్యం నిర్లక్ష్యం వల్లే జరిగిందనుకోవచ్చు గతంలో ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల గర్ల్స్ కన్వీనర్ శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు రక్షణ లేకుండా ఉంది. ప్రజలను కాపాడే డాక్టర్లకు హాస్పిటల్స్ లో సైతం రక్షణ లేకుండా పోతుందిన్నారు. ఇదేనా స్వాతంత్రం అని ప్రశ్నించారు. ఇలా అయితే పోలీసులకు, లాయర్లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు, విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారు. అదేవిధంగా డాక్టర్లకు సైతం ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. పైశాచిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని మౌనిత కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల కమిటీ రమ్య శ్రీ,అద్విక, దీక్ష, నాయకులు ఉల్లెంగుల సిద్దు, దామసాని సంతోష్ కుమార్, రమాసాని సుమంత్,రాచా ప్రదీప్, ముదురుకోళ్ల అభి, వేల్పుల చరణ్, మండల రాజు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా తరహా మిర్యాలగూడలో మిడ్రా రావాలి

-టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్.



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న హైడ్రా పనులను స్వాగతిస్తూ అదే తరహాలో మిర్యాలగూడ పట్టణంలో కూడా అన్యాక్రాంతమైన నాళాలు, పంటకాలువలు పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అభివృద్ధి పేరుతో నాళాలు కుదించి కట్టడం, పంట కాలువలు పూడ్చి వేయడం వలన వర్షాకాలంలో వీధులన్నీ జలమయం అవుతున్నాయన్నారు పట్టనంలోని నాళాలపై చాలా చోట్ల కబ్జా చేసి నిర్మాణాలు వేలిశాయన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల దీనిపై వాదనలు కూడా జరిగాయన్నారు పెద్ద లీడర్లు ఆక్రమించిన చోట అదికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండ అమాయకపు పేద ప్రజల నివాసాలపై చర్యల పేరుతో తొలగించడం చేయటం చూసాము ఇకనైనా ప్రభుత్వము రాజకీయ నాయకులకు వంత పాడకుండా నాళాలు, పంటకాలవలు పునరుద్ధరించాలని అర్హులైన పేదలకు మరొక చోట ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు, ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు.తెలంగాణ సమరయోధులుగా గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఆదుకొని ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్




**తరంగాలు బాలానగర్** బాలానగర్ పరిశ్రమ హెచ్.ఏ.ల్ లో ఈ నెల 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో భాగంగా మంగళవారం హెచ్.ఏ.ల్ లో సౌత్ గేట్ వద్ద హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ గతం లో బి.యం.యస్ యూనియన్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయటం లో విఫలమయ్యారని, గత ఎన్నికల్లో గెలిచిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించటం లో గోరంగా విఫలం చెందారని, 2 సంవత్సరాల 10 నెలలు కాలక్షేపం చేసి ఇప్పుడు మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండకట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మెనేజ్మెంట్ కు అనుకూలంగా వ్యవహరిస్తుందని కార్మిక చట్టాలను మార్చాలని చూస్తుందని వారు తెలిపారు. హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను గెలిపిస్తే కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల ను యాజమాన్యం తో చర్చించి పరిష్కరిస్తామని రాబోయే 2027 వేజ్ రెవిజన్ ను మంచిగా చేస్తామని.హైదరాబాద్ లోకల్ డివిజన్లో ఉన్న కార్మికుల సమస్యలు మహిళా కార్మికుల సమస్యల తో బాటు ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేస్తామని వాగ్దానం చేసారు. సీనియర్ నాయకులు శాస్త్రి, బి.యన్.సుదర్శన్, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ను ఈ ఎన్నికల్లో మషాల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గణేష్, సిబ్గతుల్లాహ్, ప్రవీణ్, చందర్రావు నాయక్, సురేష్, రాంచందర్, వెంకటపతి, అన్వర్, జోగారావు, సునీత, లత,నీలవేణి, బాబీ , సుధీర్, కుతాది కృష్ణ,అనిల్ రెడ్డి, జ్ఞానేశ్వర్, కృష్ణ బాబు, సుందర్రాజు, అశోక్, ప్రభాకరరెడ్డి ఆంజనేయులు, నాగార్జున, సింహాచలం, వెంకటేష్, రాఘవేంద్ర, షకూర్,పురుషోత్తం,నవీన్, శ్రీకాంత్, విజయలక్ష్మి, షాబుద్దీన్, దీప్రాజ్, రమణ, అజయ్,ఇతర కార్యవర్గ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలి

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో రెవెన్యూ,హౌజింగ్ పై మంత్రి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు, పరిశ్రమలు,అభివృద్ధి కి స్థలాలు ఎంతో అవసరమన్నారు. రఘునాధపాలెం మండలంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాల నియంత్రణ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. మైనింగ్, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ కి అడ్డుకట్ట వేయాలన్నారు. ఖమ్మం అర్బన్ మండలం గోళ్లపాడు చానల్ పై ఆక్రమణల తొలగింపుపై చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ జీవో 58, 59 లపై న్యాయబద్ధంగా లేని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి స్థలాలను స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ ఏర్పాటు,రక్షణ చర్యలు చేయాలన్నారు. రోడ్డు ఆక్రమణలు,అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలం చూపాలన్నారు. రోడ్ల విస్తరణ పై దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఎస్పీ భూములకు సంబంధించి చట్టబద్ధంగా స్థలాల పంపిణీ, ఆక్రమణలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. చెరువులు, కాల్వల స్థలాల పరిరక్షణ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఏరోజుకారోజు తడి,పొడిచెత్త వేరుచేయడం,డిస్పోజ్ చేయడం జరగాలన్నారు. రహదారుల కిరువైపుల మొక్కలు నాటేటప్పుడు, విస్తరణ,కరంట్ లైన్లను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్ అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణం చేపట్టిన అన్ని డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి, అధికారులు అన్ని కాలనీలు సందర్శించి,నిర్మాణ పనుల పరిస్థితి ని తనిఖీ చేయాలన్నారు. ప్రారంభించిన ఇండ్లు పునాది, లెంటల్, స్లాబు వరకు, తుది దశలో ఉన్న ఇండ్ల పరిస్థితి వారిగా సమగ్ర నివేదిక సమర్పించాలని, ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అందజేయడానికి అవసరమైన నిధుల వివరాలు సమర్పించాలని మంత్రి అన్నారు.సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,గుర్తించిన స్థలాల పరిరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వివిధ దశల్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితిపై అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, హౌజింగ్ ఇఇ శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న ఆర్యవైశ్యునికి ఐవిఎఫ్ ఆర్థిక సాయం



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట చంద్రగిరి నగర్ లో లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు నిర్వహించుకుంటున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన నిజాంపేట్ నివాసి ఆర్యవైశ్య కుటుంబీకుడు శర్విరాల శ్రీనివాస్ కు ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అదేశాలమేరకు ఐవిఎఫ్ తెలంగాణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేస్తూ చేయూతనిచ్చారు. మంగళవారం సంస్థ సభ్యులు ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసును పరామర్శించి సుమారు రూ.33,500/- నగదును అందజేస్తూ ధైర్యంగా ఉండాలంటూ సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్టా రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద అయిన శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండగా గత కరోనాలో అతని భార్య లక్ష్మి మృతి చెందగా ఇద్దరు కుమార్తెలతో జీవిస్తున్న శ్రీనివాస్ కు లివర్ సంబంధించిన వ్యాధి సోకిందని విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తండ్రి మనోవేదనతో ఇటీవల మృతి చెందడం మరింత బాధాకరం అన్నారు. నిరుపేద అయిన శ్రీనివాస్ కు ఐవిఎఫ్ తోడ్పాటు అందించామన్నారు. కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ మార్తా వీరేందర్ గుప్తా, ఐవిఫ్ జగద్గిరిగుట్ట యూత్ ప్రెసిడెంట్ కాపర్తి నాగరాజు గుప్తా, బీజ్జల ఉపేందర్ గుప్తా, యెల్లకొండ జయకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మాయమైన రోడ్డుకు మరమ్మతులు

**-సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టిన మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు.**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని క్కేర్చిపల్లి గ్రామంలో ఈర్లగడ్డకు వెళ్ళే రోడ్డు వర్షాలు పడడంతో గుంతలుపడి, బురదమయమై గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగడంతో ఆదివారం రోజున బోనాలు పండుగ ఉన్నది కాబట్టి ఊరి ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మాజీ సర్పంచ్ మద్దెల మంజులనాగరాజు,తమ సొంత డబ్బులు 25,000/వేల రూపాయల ఖర్చు చేసి మోరం మట్టి పోయించడం జరిగింది.ఈకార్యక్రమంలొ గ్రామా పెద్దలు ఉంగ్రాళసోమయ్య,భర్మ జంగయ్య,కల్యం లక్ష్మారెడ్డి,గుండు రాజు రెడ్డీ,చిన్నం మహేష్, చిలోజు నర్సిమ్మ చారి, చిన్నంరాములు,కావాలి పెంటయ్య,దొడ్డరాపు సురేష్,కళ్లెం శ్రీకాంత్ రెడ్డి,గుండు భాను చెందర్ రెడ్డీ,కాలుకూరి బాలరాజు,దయ్యాల బుచ్చయ్య,ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కవితకు బెయిల్, విలీన ప్రక్రియ మొదలైంది

**-పోలగాని వెంకటేష్ గౌడ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కుతోనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడం జరిగిందని ఆరోపించారు. వెంకటేష్ గౌడ్ ప్రకారం, ఢిల్లీ బీజేపీ నేతల చుట్టూ తిరిగి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కూతురు కవితకు ఈ బెయిల్ తెచ్చుకున్నారు. ఇతర రాజకీయ నాయకులు మరియు పార్టీలు ఈ ఆరోపణలపై కఠినమైన స్పందనలు తెలియజేస్తున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో 166 రోజులు జైల్లో ఉన్న కవిత మంగళవారం సాయంత్రం 5 గంటలకు విడుదల అవుతున్నారు.ఈ సందర్భంలో వెంకటేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతున్నాయి. ఆయన, బీఆర్ఎస్ క్రమంగా బీజేపీలో విలీనం అవుతుందని, ఇది బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు వల్లే జరిగిందని ఆరోపించారు.

# రుణమాఫీకై రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**-ధర్నా జాప్యంతో రైతులలో ఆందోళన**
**-నిబంధనలు సవరించి షరతు్ల లేని రుణమాఫీ అమలు చేయాలి**
**అందని రైతు ఖాతాకు రుణమాఫీ**
**-రైతులు ఆందోళన చెందవద్దు మంత్రి తుమ్మల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

షరతు్ల, నిబంధనలు లేకుండా సత్వరం 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణా రాష్ట్ర రైతుసంఘం,భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీప్రదరవ్శన నిర్వహించారు.వందలాదిగా తరలి వచ్చిన రైతులు వి.వెంకటాయపాలెం నుంచి నూతన కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనతో వైరా ఖమ్మం రోడ్లో ట్రాఫిక్ నిలిచి పోయింది. కలెక్టరేట్ ఎదుట ఆందోన నిర్వహించారు.అదే సమయంలో అక్కడకు చేరుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం రెండు గంటల పాటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో హాజరైన రైతులను ఉద్దేశించి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ రుణమాఫీ అమలులో జాప్యం రైతుల పాలిటి శాపంగా మారిందన్నారు.రకరకాల కొర్రెలు పెడుతూ రుణమాఫీ అమలు చేయడం పై రైతుల్లో ఆందోళన నెలకొన్న నేపద్యం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపు నిచ్చినట్లు హేమంతరావు తెలిపారు. రాష్ట్రం మొత్తం 50శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఖమ్మం జిల్లాలో మాత్రం కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు.ప్రభుత్వ రుణమాఫీ ప్రక్రియను స్వాగతిస్తూనే సత్వర అమలుకు సిపిఐ, రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాయన్నారు. 42 లక్షల ఖాతాలలో జమ కావలసి ఉండగా అది జరగలేదన్నారు. ఎప్పటి వరకు రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేస్తారో ప్రభుత్వం ప్రకటించక పోవడం శోచనీయం అన్నారు. లక్ష లోపు ఖాతాలే ఇప్పటి వరకు పూర్తి కాలేదని హేమంతరావు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. రేషన్కార్డులు లేని వారికి ఫహణీలపై రుణాలు తెచ్చుకున్నవారికి మాఫీ కావడం లేదని ఈ నిబంధనను తక్షణం ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 30 తేదీలోపు 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేయాలని, రెండు లక్షలకు పైబడిన రైతులకు ఎటువంటి చెల్లింపులు లేకుండానే రుణమాఫీని అమలు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రుణమాఫీ ప్రక్రియను సాగదీయకుండా పూర్తిచేసే చర్యలు సత్వరమే చేపట్టాలన్నారు. రూ.31వేల కోట్ల రుణ మొత్తానికిగానుకేవలం రూ.18 కోట్లు మాత్రమే జమ చేశారని, అందోలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.12 కోట్లు మాత్రమే రైతుల ఖాతాలోకి చేరాయని హేమంతరావు తెలిపారు. 6 వేల కోట్ల రూపాయలను తక్షణమే రైతు ఖాతాలో జమచేసే విధంగా చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. రుణమాఫీ విషయం పై రాష్ట్ర మంత్రి వర్గం తక్షణం సమావేశమై రూ.2లక్షల పైబడి రుణాలకు సంబంధించి నిర్ణయం తీసుకోవాలని హేమంతరావు కోరారు. పంటల బీమా లేని కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని పంటల బీమాను వర్తింప చేయాలని హేమంతరావుకోరారు. రైతు భరోసా ఇప్పటికే ఖరీఫ్ లో అమలు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకొని సత్వర అమలుకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

**చివరి ఖాతాకూ రుణమాఫీ : మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో 41,78,892 మంది రైతులు 40 బ్యాంకుల ద్వారా 5782 బ్రాంచి ల నుండి రుణాలు తీసుకున్నారని అందుకాను ప్రభుత్వం రూ.31 వేల కోట్లను కేటాయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 12 డిశంబర్ 2018 నుండి 9 డిశంబర్ 2023 వరకు తెలంగాణ రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆప్రక్రియ అమలు అవుతుందన్నారు. కలెక్టరేట్ వద్ద పూర్తిస్థాయి రుణమాఫీ కోరుతూ సి.పి.ఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా నుద్దేశించి తుమ్మల మాట్లాడుతూ ఇప్పటి వరకు 12 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల నుంచి తిరిగి రుణాలుగా పొందారని, మిగిలి ప్రక్రియను కూడా పూర్తిచేస్తామన్నారు. కుటుంబ నిర్ధారణ జరగకనే రుణ మాఫీ ఆలస్యం అవుతుంది తప్ప ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇబ్బంది లేదని తుమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నుంచి వ్యవసాయాధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించి అక్కడే కుటుంబ సభ్యుల ఫోటోలను యాప్ లో అప్ లోడ్ చేస్తారని తద్వరా రుణమాఫీ మొత్తం రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. రేషన్ కార్డులు, పాస్పుస్తాకాలు లేక పోయినా రుణమాఫీ అమలు అవుతుందని తెలిపారు. 2 లక్షలకు పైబడిన రైతులు, రెండు లక్షలకు పైగా ఉన్నా మొత్తాన్ని బ్యాంకులో చెల్లిస్తే నే ప్రభుత్వం తరపున 2 లక్షలు జమచేస్తామని తుమ్మల తెలిపారు. ప్రభుత్వం దీనికి సంబంధించి వివరాలను త్వరలో విడుదల చేస్తామని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ విషయంలో రైతులు ఎటువంటి అనుమాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తిగోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, సి.పి.ఐ, రైతు సంఘం నాయకులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంటేశ్వరరావు, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, సి. హెచ్. సీతామహాలక్ష్మి, పుచ్చకాయల సుధాకర్, బెజవాడ రవి, మందడపు రాణి,తోట రామాంజనేయులు, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, ఎడ్లపల్లి శంకరయ్య, బానోత్ రామ్మోటి, కూచిపుడి రవి,పావులూరి మల్లిఖార్జున్, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, యంగల ఆనందరావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, యనమాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరు వినతి**

సత్వరం అర్హత కలిగిన ప్రతిరైతుకు రుణమాఫీ వర్తింప చేయాలని కోరుతూ సి.పి.ఐ, సి.పి.ఎం రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ముజ్మాలాఖాన్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ, రైతు సంఘం నాయకులు బాగం హేమంతరావు, మహ్మద్ మౌలనా, దొండపాటి రమేష్, కొండపర్తిగోవిందరావు, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిలు మంజూరుపై మిర్యాలగూడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకొని మిఠాయి తినిపించుకున్నారు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిలు మంజూరుపై మిర్యాలగూడ పట్టణము సాగర్ రోడ్డు గాంధీ బొమ్మ దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. చివరికి న్యాయమే గెలిచింది.. కడిగిన ముత్యం లాగా బయటకు వస్తది అన్న కెసిఆర్ మాటను నిజం చేస్తూ. రాజకీయ కుట్రలలో భాగంగా తెలంగాణ సాధన ఉద్యమ నాయకురాలును అక్రమ అరెస్ట్ చేసి 166 రోజుల అకారణంగా రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా జైల్లో ఉంచి మహిళా అని చూడకుండా ఇబ్బందికి గురి చేశారు.. తాను నమ్మిన న్యాయ పోరాటంలో ఆఖరికి న్యాయం ధర్మమే గెలిచింది.. బతుకమ్మ ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయలు ప్రపంచ వ్యాప్తంగా తెలియ చేసారు.. చివరికి ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని. ఎమ్మెల్సీ కవిత అక్క కు భారతదేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం జరిగింది .. ఇది శుభ సూచకం, సంతోషం, హర్షణీయం అంటూ మిర్యాలగూడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కొనియాడారు.. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మిర్యాలగూడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జాగృతి నాయకులు గుండెబోయిన చందు యాదవ్, నాయకులు అయిల వెంకన్న, తిరుమలగిరి వజ్రం, రమావత్ చంటి బీమ్లు నాయక్, అసిమ్, యువనాయకులు యర్రమళ్ళ దినేష్, రమావత్ వినోద్ నాయక్, మాజీ ఎంపీటీస్ వీర నాయక్, మాజీ సర్పంచ్ లు రా0సింగ్ నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, సైదా నాయక్, గంగుల బిక్షం, మైనారిటీ నాయకులు షేక్ ఫయాజ్, ప్రకాష్ నగర్ శ్రీను, ఆంజనేయులు, మోహన్ రావు, రేపాల అనంత రెడ్డి, రాజా కుమార్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**-బీసీ ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు డిమాండ్**



**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి**

తెలంగాణలో ఉన్న రెండు కోట్ల మంది బీసీల సాక్షిగా, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు. బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ...దేశ జనగణలలో కుల గణన చేపట్టాలని, ఎందుకు బిజెపి పార్టీ బిసి కులగణనను వ్యతిరేకిస్తుందో బీసీ జాతికి వివరణ ఇచ్చుకోవాలని, బిజెపి ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పుడు బీసీ కులగణన చేపట్టాలని పార్లమెంటులో నానా యాగి చేసి తీరా అధికారంలోకి వచ్చాక ఎందుకు బీసీ కుల గణన ను వ్యతిరేకిస్తుందో తెలపాలని, చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రోడ్డు లక్షల కోట్ల రూపాయలు బీసీల సమగ్ర అభివృద్ధికై ఖర్చు పెట్టాలని, తెలంగాణ ప్రభుత్వం కూడా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని యుద్ధ ప్రాధిపకన రాష్ట్రంలో కుల గల చేపట్టాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల జరపాలని బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ మరియు పాత బకాయిలు చెల్లించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితినాయకులు బూర వెంకటేశ్వర్లు గాలి రామకృష్ణ పెంద్ర కృష్ణ, రావుల సత్యం పాల్గొన్నారు.

# హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ,దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసారు. హైడ్రాపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని. చెరువులు,కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్ ను లేఖ ద్వారా బీర్ల ఐలయ్య రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

తరంగాలు Tharangalu Daily News Paper

# కేపీయూజీ ఫిట్టర్ బదిలీల ఉత్తర్వులను రద్దు చేయాలి

**-మంత్రి పొంగులేటికి వినతి పత్రం**
**-మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా:**
మణుగూరు సింగరేణి ఏరియా కు 2024-2025 అర్థిక సంవత్సరానికి ఏరియాకు నిర్దేశించిన 119.50 లక్షల టన్నుల ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాలకు అనుగుణంగానే మణుగూరు ఏరియాలో ఫిట్టర్ల సంఖ్య ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఫిట్టర్ల సంఖ్య అదనంగా ఉందనే కుంటి సాకుతో,కొన్ని కార్మిక సంఘాలు ఆర్థిక లబ్ది చేకూర్చుకోవాలనే ప్రత్యేక దురుద్దేశంతో యాజమాన్యంపై ఒత్తిడి పెంచి యాజమాన్యాన్ని తప్పుదోవ పట్టించి ఆ సంఘాలు ఒకే తాటిపై నిలచి కేపీయుజి పేరిట ఉన్న 15 మంది ఫిట్టర్లను కొత్తగూడెం ఏరియాకు ఇటీవల బదిలీ చెపించడం జరిగిందని,వారి ట్రాన్స్ ఫర్లను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ స్వయంగా కలసి ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు. ఏరియాలో ట్రాన్స్ ఫర్ ఐనా 15 మంది ఫిట్టర్ లు కుటుంబ స్థితిగతులు సరిగా లేక సింగరేణి యాజమాన్యంకు అర్జీలు పెట్టుకుంటే యాజమాన్యం వారిపై దయ,కరుణ చూపితేనే ఇతర ఏరియాలో విధులు నిర్వహించే ఫిట్టర్ లు ట్రాన్స్ ఫర్ పై మణుగూరు ఏరియాకు రావడం జరిగిందని అన్నారు.ఆనాడు అనేక అవస్థలు పడ్డారని తెలిపారు.మరల ఇప్పుడు యాజమాన్యం ట్రాన్స్ ఫర్ పేరిట కొత్తగూడెం ఏరియాకు పంపడం వల్ల ఫిట్టర్ లు మానసికంగా ఇబ్బందులు పడటమే కాకుండా వారి కుటుంబ సభ్యులు మనోవేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫిట్టర్లకు ట్రాన్స్ ఫర్ పేరిట జరుగుతున్న అన్యాయాన్ని పలు రకాలుగా టిబిజికెఎస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ప్రజా ప్రతినిధులను కలసి వినతి పత్రాలు అందించడం ద్వార యాజమాన్యం వెనక్కి తగ్గి ఏరియాలో కొంత మంది ఫిట్టర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు.కొంత మంది ఫిట్టర్ల మస్టర్లు యాజమాన్యం లాక్ లు వేయడంతో కుటుంబ ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని గత్యంతరం లేని పరిస్థితుల్లో వారు కొత్తగూడెం ఏరియాకు వెళ్లి రిపోర్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఇటీవల మణుగూరు ఏరియా పర్యటనకు వచ్చిన సింగరేణి సి యం డి దృష్టికి ట్రాన్స్ ఫర్ అంశంలో మస్టర్ లు లాక్ చేసిన విషయన్ని టిబిజికెఎస్ తెలియ జేయడంతో సంబంధిత అధికారులతో సి యం డి మాట్లాడి మస్టర్ లాక్ లు ఓపెన్ చేసేందుకు అదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.కొంత మంది ఫిట్టర్ లు యాజమాన్యం ఇచ్చిన బదిలీ ఆర్డర్ నిబంధనలను అనుసరించి రిపోర్ట్ చేసి నేడు కొత్తగూడెం ఏరియాలో నానా అవస్థలు పడుతున్నారని ట్రాన్స్ ఫర్ ఆర్డర్ లో ఉన్న 15 మంది ఫిట్టర్ల బదిలీని నిలుపుదల చేసి ఏరియాలో సర్ఫేస్ ఫిట్టర్ ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేపించి ప్రతి ఫిట్టర్ ను మణుగూరు ఏరియా లోనే సర్దుబాటు చేయాలని వినతి పత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియజేయడం జరిగిందని అన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని సి యం డి తో మాట్లాడి సాధ్య అసాధ్యాలను పరిశీలన చేసి వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఫిట్టర్ లకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

**-వీరేపల్లి వెంకటేశ్వర్లు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చెయ్యాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడ రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు రుణమాఫీ కోసం ప్రభుత్వం 17 వేల కోట్లు మాత్రమే విడుదల చేసిందని కానీ 42 వేల కోట్లు ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన విషయాలు మర్చిపోద్దని ప్రభుత్వాని హెచ్చరించారు. ముండి బకాయి పేరుతో రైతులను అన్యాయం చేయకుండా వెంటనే ఎన్ పి ఏ ను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆగష్టు 15 నాటికీ రుణమాఫీ మొత్తం పూర్తి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు మూడు విడతలలో 50 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలని లేకపోతే భవిష్యత్తు రైతు పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి,రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవిందరెడ్డి,కోట్ల శ్రీనివాస్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, ఊర్మిళ, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ, రైతు సంఘం నాయకులు ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, కన్నెగంటి రామకృష్ణ,మట్టారెడ్డి వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత బెయిల్ పై స్పందించి కౌంటర్

**-చేసిన తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరియు మాజీ మంత్రులు అందరూ కలిసి ఢిల్లీలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు పరేడ్ చేసి కాళ్లభేరము ఆడి బెయిల్ తెచ్చుకున్న కల్వకుంట్ల కుటుంబం. బెయిల్ వస్తదని ముందు నుండి చెప్తుంది కాంగ్రెస్ పార్టీ. టిఆర్ఎస్ మరియు బిజెపి రెండు పార్టీలు ఒకటే అన్న తెలంగాణ కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి. ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఒక మహిళ లిక్కర్ స్కామ్ లో అరెస్టు అయ్యి జైలుకు పోయిందంటే తెలంగాణ రాష్ట్రానికి ఒక మచ్చలాగా మిగిలిపోయింది. కేటీఆర్ కి తన చెల్లి ఎందుకు జైలుకు పోయిందో చెప్పుకునే దమ్ము ధైర్యం ఉందా! తెలంగాణలో ఉన్న మహిళల గౌరవాన్ని తగ్గించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదే అన్న తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభరాణి భాస్కర్.

# ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ న్యాయం ధర్మం గెలిచింది

**-మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం చాలా సంతోషకరమైన విషయం అని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినను చివరికి న్యాయం ధర్మం గెలుస్తుందని సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్ ద్వారా రుజువైంది .ఎన్ని ఇబ్బందులు పెట్టిన ధర్మమే గెలుస్తది ఆడపిల్ల అని చూడకుండా అనేక రకాలుగా కేసులు పెట్టి 160 రోజులు జైలులో ఉంచినను సుప్రీంకోర్టులో న్యాయం ధర్మమే గెలిచింది అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు.

# జిట్టా బాలక్రిష్ణ రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి .జిట్టా బాల కృష్ణ రెడ్డికి అందిస్తున్న వైద్యం వివరాలను యశోద డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# పాపయ్య యాదవ్ నగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పాపయ్య యాదవ్ నగర్ గోకుల యాదవ సంఘం వాసులు ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకల్లో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ: సంతోషాలతో ఉండాలని కోరుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం భరతనాట్య కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ,వెంకట్రావు యాదవ్, తిరుమల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటీకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున పదవ తరగతి 2003-2004సంవత్సరంలో చదివిన విద్యార్థులు 5000/-ల రూపాయలు వెచ్చించి పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఐడి కార్డులు అందిచారని జిపాఉపా ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2 కర్ణాటకలో ఐఎఫ్ డబ్ల్యూజే 78వ జాతీయ కౌన్సిల్ మహాసభలను విజయవంతం చేయండి

**-యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు షానూర్ బాబా**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యాలయంలో మంగళవారం రోజు టీజేయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ షానూర్ బాబా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐ ఎఫ్ డబ్ల్యు జె )78వ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు జిల్లా టిప్టూర్ రీజినల్ సెంటర్ లో సెప్టెంబర్ 2న జరుగుతాయని అన్నారు.షానూర్ బాబా మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో టిప్టూర్ లో రాష్ట్ర అధ్యక్షులు శివానంద్ తగ్గూర్ అధ్యక్షతన ఈ జాతీయ కౌన్సిల్ మహాసభలు మూడు రోజులు జరుగుతున్నాయని దేశంలో ఉన్న ఐఎఫ్డబ్ల్యూజే కమిటీ అనుబంధ సంఘాల రాష్ట్ర కమిటీ నాయకులు మరియు అన్ని జిల్లాల అధ్యక్షులు,కమిటీ సభ్యులు, హాజరవుతున్నారని ప్రతి ఒక్కరూ పాల్గొని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజఫసివుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తి నీ మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రహమాన్, జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పేరబోయిన కొమురయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పేరబోయిన కొమురయ్య టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రేగు బాల నర్సయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

# గద్దర్ ప్రథమ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తరంగాలు / పాలేరు ఆర్సీ:-**
సెప్టెంబర్ 01 ఆదివారం సాయంత్రం 6 గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో జరగబోయే ప్రముఖ కవి ప్రజా యుద్ధనౌక వ్యవస్థాపకులు స్వర్గీయ గద్దర్ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలని దళిత బహుజన ఆత్మగౌరవ పరిరక్షణ వేదిక అధ్యక్షులు కొమ్ము ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు గద్దర్ వర్ధంతి సభను గద్దర్ అభిమానులు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మేధావులు కవులు కళాకారులు అందరూ పాల్గొని గద్దర్ అన్నకు నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొమ్ము ప్రసాద్ పిలుపునిచ్చారు

## కార్పొరేటర్ పోచయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సామాజికవేత్త డాక్టరు ర్యాకల శ్రీనివాస్ మంగళవారం రోజు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేటర్ కొడె పోచయ్య జన్మదిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి పూలమాలవేసి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ కిమ్యానాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి

**-నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించిన జిల్లా కల్లుగీత కార్మిక సంఘం**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎస్ హెచ్ ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ వి కిమ్యా నాయక్ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరం. వారి మృతికి తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నివాళు లర్పిస్తూ సంతాపాన్ని తెలియజేస్తున్నాం అని అన్నారు.

## రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి స్వాగతం పలికిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. యాదగిరిగుట్ట కు మొదటిసారిగా వచ్చిన గవర్నర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా స్వాగతం పలికారు. మొదటగా పుష్కరిణి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవవర్మ నారసింహుడికి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్ ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా,అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు.


## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**-కొమ్ములవంచ గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు**




**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
మండల కేంద్రంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సంబరాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకుడు తోట సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతును రాజును చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం, లక్షల మంది రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం, పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల 2లక్షల లోపు రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుద్దేటి శంకర్, పిఏసిఎస్ డైరెక్టర్ డోనీకనీ లక్ష్మయ్య, ఎండి అమీర్ పాషా, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న రాజ్య సభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం వారు ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంటే అది బిజెపి మాత్రమే అదే ఉత్సాహంతో సభ్యత్వాలు భారీగా నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ యొక్క రహస్య మిత్ర బృందం మంగళవారం రోజు కవితా బెయిల్ ద్వారా బయటపడిందని, సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత యొక్క కేసు వాదించింది మొత్తం కాంగ్రెస్కు చెందినటువంటి కపిల్ సిపాల్ బృందం ఇకనైనా చౌకబారు ఆరోపణలు చేయడం కాంగ్రెస్కు తగదు మరియు దాంతోపాటు మిస్ యూనివర్స్ పోటీలో కూడా రిజర్వేషన్ పెట్టాలని రాహుల్ గాంధీ అనడం అనేది ఒక హాస్యాస్పదం. కులగనన మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదు మొదటగా చేసి చూపెట్టాలి ఎన్నో ఏళ్లుగా దేశాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ మరి అప్పుడు ఎందుకు కులగణనను చేయలేదు. సామాజిక న్యాయం కేవలం బిజెపిలో మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ ,ఎన్నం శివ ,చందా మహేందర్ ,బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం , ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి , జల్ల భానుచందర్ , గజం సంతోష్ ,పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్ గౌడ్, బోడ రాధా ,బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్ ,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్ ,దొమ్మాట ప్రభాకర్ , పలుగుల సురేష్ , ఆకుల దేవేందర్, దొమ్మాట నరేష్ , మెరుగు వెంకటేష్ ,సుదగాని శివ, శివరాత్రి వంశీ ,సంద ప్రవీణ్ , లక్ష్మయ్య ,గోపాల ప్రవీణ్ ,గాద వంశీ ,చింటూ ,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-మంత్రులుపొన్నంప్రభాకర్,కోమటిరెడ్డి కి వినతి**

**-తెలంగాణ నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని హైదరాబాద్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గత కరీంనగర్ సభలో ఇచ్చిన మాట ప్రకారం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గజ్జల వెంకన్న తో పాటు కమిటీ సభ్యులు మరొకసారి కలిసి విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కూడా మరొకసారి కలిసి కార్పొరేషన్ ఏర్పాటుకై మరొకసారి విజ్ఞప్తి చేశారు.రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కూడా కలిసి కార్పొరేషన్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ రాష్ట్ర కమిటీ ,ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజ్జెల వెంకన్న, ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల వెంకటస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శ్రీను,గౌరవ సలహాదారుడు శ్రీహరి,అనంత రాములు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి ఆలయం కాశిబుగ్గలో 75 కిలోల అన్నముతో అభిషేకం




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ఉదయం నుండి శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు,అర్చనలు,అన్నపూజ జరిగినది.శ్రావణ మాసంలో శ్రీక్రిష్ణాష్టమి కి 9 కిలోల తేనెతో శివలింగానికి అభిషేకం జరిగినది.ఇందులో నాగమళ్ళ పంచాక్షరయ్య,పోషాలు, వేములనాగరాజు,కూరపాటి రోజా,గంజి పున్నంచందర్,భక్తజనులు పాల్గొన్నారు.75 కిలోల బియ్యం అన్నమును అభిషేకం చేయడం జరిగింది.స్వామి వారికి అన్నపూజ చేసిన అన్నమును భోజనముగా సుమారు 550మంది భక్త జనులకు పెట్టడం జరిరగింది.శ్రావణ మాసం సర్వదేవతలకు ప్రీతికరమైన ఈ శ్రావణ మాసంలో పరమశివునకు ఎవరైతే పంచామృతాలతో అభిషేకిస్తారో వారికి సకల శుబాలను అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం. అంతేకాకుండా శ్రావణ మాసంలో పరమశివునకు ప్రీత్రికరమైన బిల్వపత్రాలను,తెల్ల ఉమ్మత్త పూలను కానుకగా సమర్పిస్తారు.


**శ్రీకృష్ణాష్టమి :**
శ్రీమహావిష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుడు శ్రావణ మాసం కృష్ణపక్ష అష్టమి నాడు దేవకీదేవులకు జన్మించాడు. అవతారపురుషుడైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని భక్తులు శ్రీకృష్ణాష్టమిగా, జన్మాష్టమిగా, గోకులాష్టమిగా వారి వారి ఆచారాల ప్రకారం జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు గుండేటి నరేంద్ర కుమార్ 20వ డివిజన్ కార్పోరేటర్, ఓరుగంటి కొమురయ్య బోడకుంట్ల వైయకుంఠం, ముచ్చర్ల ప్రభాకర్,పాశికంటి రమేష్, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య,బొమ్మగాని క్రిష్ణమూర్తి ,కోటి,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా సమీక్ష సమావేశం.

**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**తరంగలు /భద్రాద్రి ప్రతినిధి /**
ఈరోజు జిల్లా కలెక్టర్ జితేష్ పి పాటిల్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గురించి మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని, పట్టణ ప్రాంతాల్లో, గ్రామాల్లో,ఎక్కువ జ్వరాలు ఉన్నాయో గుర్తించి రోగులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి సమయంలో వైద్యం అందించాలన్నారు. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి (సామ్ మామ్ ) పోషక విలువలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక , మాతాశిశు ఆరోగ్య కేంద్రాల్లో సీజేరియన్ అపరేషన్లను తగ్గించాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచాలని, తెలియజేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఏదైనా సమస్యలు వస్తే వారి దృష్టికి తీసుకురావాలని, స్కూల్స్ లో 6 మెడికల్ ప్లాంట్స్ నాటాలని, పిల్లలకు ట్రెడేషన్ మందుల గూర్చి అవగాహన కల్పించాలని, టీ హబ్ పరీక్షా కేంద్రం లో ఇన్ టైం లో రిజల్ట్ రావాలని ,టీ హబ్ వారు రూట్ మ్యాప్ తయారు చేసి మెడికల్ ఆఫీసర్ కి ఇవ్వాలని ,ఎన్సిడి స్క్రీనింగ్ 100% చేయాలి అని గర్భవతుల నమోదు 100% అవ్వడానికి అర్బన్ లో ఆర్ పి, మహిళా సమాఖ్య ,మెప్మా, ఏపిఎం ,ఆర్ పి ఎస్ ,తో సమన్వయ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ



సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువరన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ స్పందన ,డాక్టర్ కళ్యాణ్, మరియు జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని

-వర్షాకాలంలో ప్రభలుతున్న వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
-పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉంది...
-వారానికి రెండు రోజులు డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటుకు ఆదేశాలు
-అలిపుర,బడిమసీద్ వార్డుల్లో పర్యవేక్షణ చేసిన ఎమ్మెల్యే..



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వర్షాకాలంలో ప్రధాకరమైన దోమల విహారంతో ప్రభలుతున్న విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వైద్య సిబ్బంది వార్డులలో పర్యటిస్తూ జ్వర పరీక్షలు చేయాలనీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున 52వ డివిజన్లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.వైద్య శిబిరంలో జరుగుతున్న పరీక్షలను నిశితంగా పరిశీలించారు.ఉచిత వైద్య శిభిరాలను నియోజకవర్గ పరిధిలో అన్ని వార్డుల్లో నిర్వహించేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఉచిత శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళికను విడుదల చేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే అలిపుర బడి మసీద్ కాలనీలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు వార్డులో ఉన్నటువంటి సమస్యలను నేరుగా ప్రజల్ని అడిగి తెలుసుకుంటూ సాగారు. ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజ్ అంతర్గత రోడ్ల నిర్మాణాలు, పేరుకుపోయిన చెత్త చెదారం పట్ల ఆసహనం వ్యక్తం చేశారు.మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు వార్డులలో పర్యటించాలని చెత్తాచెదారం పట్ల ఉపేక్షించేది లేదన్నారు. వార్డు పర్యాటంలో ఇల్లు లేవని కోరిన మహిళలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.యుద్ధ ప్రాతిపదికన సైడ్ డ్రైన్ నిర్మాణం మరియు కమ్యూనిటీ హాల్ మిగిలిన పనుల కోసం అంచనాలు వేసినా తీసుకోవస్తే తక్షణమే నిధులు మంజూరి ఇస్తానని తెలిపారు.ఇప్పటికే తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలులో జరుగుతున్న అక్కడక్కడా వస్తున్న అభ్యర్థనలను అధికారులు,స్థానిక నాయకులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగతిన పూర్తి చేసి, కాలనీ మహిళలకు అందుబాటులోకి ఉంచుతామాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు అధికారులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:

హన్మకొండ బ్రాహ్మణవాడ ప్రాంతానికి చెందిన పురాణం మధుసూదన్ శర్మ ఇటీవల మృతి చెందాడు.మంగళవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాక్య తరుపున బాధిత కుటుంబ సభ్యులకు రూ.75 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిబిఎస్ఎస్ఎస్ నుండి మోత్కూరి రాము,గంగాధర ఫణిభూషణ్ శర్మ ,నమిలికొండ కిరణ్ , గట్టు ప్రహ్లాద్, సిద్ధార్థ పాల్గొన్నారు.వరంగల్ నగరానికి ఛెందిన నాగిళ్ళ శంకర్ శర్మ దహన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# 29 న, చుంచుపల్లి లో నిరుద్యోగులకు జాబ్ మేళా

-ఉపాధికల్పన అధికారి శ్రీరామ్.

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పారమౌంట్ బిల్డింగ్ సొల్యూషన్స్, భారత్ మోటో కార్పొరేషన్ సంస్థల్లో పని చేయుటకు 100 మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న స్థానిక మండల పరిషత్ కార్యాలయం చుంచుపల్లిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కే. శ్రీ రామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్డర్, ఫిట్టర్, సూపర్వైజర్స్ ట్రైనీ ఇంజనీర్స్, ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్ పోస్టులకు ఐటిఐ, డిప్లమా మెకానికల్, బిటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. జిల్లాలోని 18 నుండి 35 సంవత్సరాలలో వయసు గల నిరుద్యోగ యువతీ,యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో హాజరు కావాలని తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో డిప్యూటేషన్ రద్దు చేయాలి

-ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హన్మకొండ,జనగాం జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల , బాలుర పాఠశాలలో, గిరిజన హాస్టల్లో ఉపాధ్యాయులు, వార్డెన్ల అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ కార్యాలయంలోని జిల్లా అధికారి డిటిడిఓ కు విద్యార్థి, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ మాట్లాడుతూ ఏకపక్షంగా తమ ఇష్టానుసారంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉపాధ్యాయల, వార్డెన్ ల సర్దుబాట్ల పేర్లతో స్టేషన్ ఘనపూర్ నుండి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చిన ఉపాధ్యాయులను జనగాం జిల్లా పసరమండ్ల, హనుమకొండ జిల్లా బాలసముద్రం ఆశ్రమ బాలుర పాఠశాలకు డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను పంపారని , పంపించిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేసి,తిరిగి స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాధారణ బదిలీల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను అక్కడి నుండి అక్రమంగా బాలసముద్రం గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో డిప్యూటేషన్ పై వార్డెన్ పోస్ట్ ఇచ్చారని,బాలుర పాఠశాలలో మహిళకు వార్డెన్ పోస్ట్ ఎలా ఇస్తారని జిల్లా అధికారి డిటిడిఓ ప్రశ్నించారు.అదే విధంగా బదిలీపై ఘనపూర్ కు వచ్చిన ఉపాధ్యాయుని జనగామ లోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అడ్మిషన్ అయిన విద్యార్థుల దగ్గర నుండి, టిసి తీసుకెళ్లిన విద్యార్థుల దగ్గర నుండి పైసలు వసూలు చేసిన ఉపాధ్యాయునికే మళ్లీ డిప్యూటేషన్ పై ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే ప్రధానోపాధ్యాయులు పోస్ట్ కట్టబెట్టడం దారుణమన్నారు.గత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులు సాధారణ బదిలీలు అయిన పాఠశాలలో, హాస్టల్లో ఉపాధ్యాయులు, వార్డెన్లను ఉంచకుండా డిప్యూటేషన్ పై ఇతర పాఠశాలకు, హాస్టళ్లకు డిప్యూటేషన్ పై బదిలీ చేస్తున్నారని తెలిపారు . ఉపాధ్యాయులు, వార్డెన్ల డిప్యూటేషన్ రద్దు చేసి, వారు సాదారణ బదిలీ అయిన చోట వెనక్కి పంపించాలని డిమాండ్ చేశారు. సాధారణ బదిలీ అయిన చోట నుండి మరో చోటకు ఎందుకు పంపిస్తున్నారని గిరిజన జిల్లా అధికారికి అడిగితే నా చేతిలో ఏమీ లేదు మొత్తం భద్రాచలం పిఓ డిప్యూటేషన్ ఆర్డర్ ఇస్తున్నారని నాకేం సంబంధం లేనట్లుగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. హన్మకొండ,వరంగల్ జిల్లాలో డిప్యూటేషన్ పేరు మీద ఒక్కొక్క వార్డెన్లు రెండు,మూడు హాస్టల్ ఇన్చార్జిల తీసుకుంటూ విద్యార్థుల పొట్టకొట్టి కేవలం సంపాదన లక్ష్యమే పెట్టుకొని డిప్యూటేషన్ వారికి నచ్చిన ఆశ్రమ పాఠశాలలు, గిరిజన హాస్టల్ కోరుకుంటున్నారని అన్నారు. కోరుకున్న చోట జిల్లా అధికారి డిటిడిఓ పంపిస్తున్నారని అన్నారు.వార్డెన్ లు, ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ రద్దు చేసి వారు ట్రాన్స్ ఫర్ అయినా పాఠశాలకు,హాస్టళ్లకు పంపించని యెడల జిల్లా కలెక్టర్ కు ఉపాధ్యాయుల,వార్డెన్ల జరిగిన అక్రమ డిప్యూటేషన్ లపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి, లకావత్ చిరంజీవి, కాకతీయ విశ్వవిద్యాలయం స్కాలర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య హుస్సేన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న మార్నేనీ



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట :



ఐనవోలు మండలం నందనం రైతు సేవా సహకార సంఘంలో మంగళవారం నిర్వహించిన పాలక వర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం నీ నాబార్డ్ సీజీఎం సుశీల చింతలతో కలిసి చైర్మన్ ప్రారంభించారు.మొదటిసారిగా నందనం సొసైటీ కి విచ్చేసిన నాబార్డ్ సీజీఎం సుశీల చింతల కు పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో సంఘం యొక్క లావాదేవీలు,లోన్ రికవరి,బంగారం రుణాలు డిపాజిట్లపై మరియు ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షన్ హాల్ పనులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్, సొసైటి సీఈఓ సంపత్,పాలక వర్గం సభ్యులు బుచ్చిరెడ్డి,పద్మ,ఎలేంద్ర,రామచంద్రయ్య, ఎశాబ్, కుమార్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ డ్రోన్ల ద్వారా రైతు ఉత్పత్తి దారుల సంఘాల బలోపేతం





-టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు

తెలంగాణ ప్రతినిధి/ వర్ధన్నపేట :

ఐనవోలు మండలం రాంనగర్ రైతు వేదికలో నాబార్డ్ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు లో భాగంగా వివిధ రైతు సంఘాలకు పంటలకు పిచికారి చేసే వ్యవసాయ డ్రోన్స్ ను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు,నాబార్డ్ సీజీఎం సుశీల చింతల ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు పిచికారి చేసే సమయంలో రసాయనాలకు ఎక్కువ రైతు గురి అయి అనారోగ్య ప్రమాదాలు



ఎదుర్కుంటున్నారనీ అది దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ మిషన్ లో భాగంగా వ్యవసాయ మౌలిక సదుపాయాల నిది ద్వారా 3 శాతం వడ్డీ రాయితీ రుణాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు వ్యవసాయ డ్రోన్ లను అందజేస్తున్నారు. నాబార్డ్ మరియు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి సహకారంతో పైలట్ ప్రాజెక్టు లో భాగంగా ఐనవోలు మండలం తో పాటు నెక్కొండ, హసన్ పర్తి,జాఫర్ గడ్ రైతు ఉత్పత్తి దారుల సంఘాల లను ఎంచుకొని 34.8 లక్షల రుణాలను అందజేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం స్వాతి తివారి,నాబార్డ్ డిడిఎం చంద్ర శేఖర్, ఏపీజీవిబి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఏడీ,ఆర్ ఏ ఆర్ ఎస్ ఉమ రెడ్డి, సీసీఎస్క్ సీఈఓ నిరజ్, సిఎస్డిఎఫ్ రాజేశ్వర్, వివిధ సంఘాల రైతులు,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా బయటికి వస్తున్న ఎం.ఎల్.సి కవిత

**-చట్టాన్ని అగౌరపరుస్తూ కాంగ్రెస్,బి.జె.పి చేస్తున్న వక్ర బాష్యాలను ఖండిస్తున్నాం**
**-సుప్రీం కోర్టు తీర్పు తుది తీర్పు అవుతుందని బి.ఆర్.ఎస్ ఆశాభావం**
**-కేంద్రమంత్రి బండి.సంజయ్ న్యాయ వ్యవస్థపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్**



**వనపర్తి తరంగాలు**

165రోజుల అక్రమ రిమాండ్ నుండి ఎం.ఎల్.సి కవిత బెయిల్ పై విడుదల అవుతున్న సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 14ఏండ్లు పోరాటం చేసి 10ఏండ్లు తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా పునర్నిర్మాణం చేసిన కె.సి.ఆర్ ను ఎదుర్కోలేక కవితను అరెస్టు చేసి పైశాచిక ఆనందాన్ని పొందారని ఆరోపించారు.న్యాయస్థానాలపై గౌరవంతో శ్రీమతి కవిత గారు 165 రోజులు అక్రమ రిమాండ్ అనుభవించి అనారోగ్యం పాలైనారని కేవలం ఏటువంటి ఆధారాలు లెక్కున్నా..కేవలం ఆరోపణలతో ఒక ఆడకూతురిని బంధిచడాన్ని బి.ఆర్.ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.చివరకు న్యాయం ధర్మం గెలిచిందని నేటి ఈ తీర్పు రేపటి తుది తీర్పు అవుతుందని అన్నారు. సింహం జూలు విదిల్చడం ఖాయ0 కె.సి.ఆర్ గారిని హింసించి పైశాచిక ఆనందాన్ని పొందిన బి.జే.పి,కాంగ్రెస్ నాయకులు భరతం పట్టేందుకు కె.సి.ఆర్ గర్జించపోతున్నారని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో రఘువర్ధన్ రెడ్డి,నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్, నీలస్వామి, స్టార్. రహీమ్, ప్యాట. తిరుపతయ్య,హేమంత్ ముదిరాజ్, జోహేబ్ హుస్సేన్, చిట్యాల.రాము,సునీల్ వాల్మీకి, మోహన్ యాదవ్, ప్రేమ్ కుమార్, రాం లక్ష్మణ్, సిరివాటి.శంకర్, ముద్దుసార్, రంగం. రాములు, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**-కడ్తాల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్**



**కడ్తాల్ తరంగాలు**

మండల కేంద్రంలో శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. కడ్తల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయక మండపాలు రోడ్డుకు దూరంగా వేసుకోవాలని రోడ్లో వేస్తే వాహనాలకు ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన సూచించారు. వినాయక నిమజ్జనం అయ్యేవరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిని అరెస్టు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈసారి డీజే పర్మిషన్ లేదని ఎవరైనా డీజే యజమానులు డీజే పెడితే వారికి జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు.

**అచ్చంపేట తరంగాలు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ మధురానగర్ కాలనీకి చెందిన సోనీ నస్రీన్, రాజస్థాన్ ( జైపూర్ ) లో ఈ నెల 23,24,25 తేదీలలో జరిగిన నేషనల్ టోర్నమెంట్ షాట్ పుట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర0 నుంచి పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు.. ఆమెకు అవార్డు అందజేస్తున్న లగోరి అసోసియేషన్ టీం సభ్యులు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ బిడ్డగా చాలా గర్వంగా ఉంది..సోనీ నస్రిన్ అన్నారు..విజేత గా నిలిచిన సోనీ నస్రీన్ ను పలువురు అభినందించారు..

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

**-ఏఐకేఎస్**



**వనపర్తి తరంగాలు**

ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు. చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్దీ అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి. జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## బాల పురస్కార్-2024 అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి తరంగాలు**



ప్రధానమంత్రి జాతీయ బాల పురస్కార్ అవార్డు-2024 కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వనపర్తి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిని లక్ష్మీబాయి తెలిపారు. క్రీడలు, సామాజిక సేవ సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం తదితర రంగాలలో కృషి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని 18 సం.ల లోపు విద్యార్థులు అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్న వారు http://awards.gov.in వెబ్సైట్లో ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు & కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో చౌదర్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**తలకొండపల్లి తరంగాలు**

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో ఈరోజు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 216 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య మాజీ ఎంపీటీసీ పెంటమ్మ తనయుడు మాడుగుల రామస్వామి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దుడ్డు మల్లయ్య, భగవాన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రామ్ రెడ్డి, తూర్పు శ్రీను, స్కూల్ చైర్మన్ మల్లయ్య, బాల్ జంగయ్య, అశోక్ గౌడ్, కిరణ్, అఖిల్, సత్యనారి, గ్రామ పెద్దలు పత్రికా మిత్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీడీపీ ప్రోగ్రాం లో భాగంగా పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉన్న స్కిల్స్ గురించి ప్రజలకు అవగాహన



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ లో డీసీడీపీ ప్రోగ్రాం లో భాగంగా పోస్టల్ డిపార్ట్మెంట్ లో ఉన్న స్కిల్స్ గురించి ప్రజలకు అవగాహన కలిపించే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కాలనీ వాసులతో కలిసి డీసీడీపీ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి,SSPO సుబ్రహ్మణ్యం,ASP సంపత్ రెడ్డి, PRI నర్సింహా రావు,PRI లక్ష్మి నారాయణ,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్, మహేష్,శ్రవన్, శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల సంబరాలు

**ఉట్నూర్ తరంగాలు**



బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత కి బెల్ రావడంతో ఉట్నూర్ పట్టణంలో బి ఆర్ ఎస్ నాయకులు మిఠాయిలు తినిపిస్తూ మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ జైవంత రావు మాట్లాడుతూ...కపట పూరితంగా కావాలని కవిత పై లికర్ కేసులు నమోదు చేసి ఐదు నెలలు జైల్లో ఉంచారని నేడు ఆమె బెల్ పై విడుదల అయారని అన్నారు.సత్యం ఎప్పుడు న్యాయం వైపు నడుస్తుందని అన్నారు.నాయకులు ఒక్కరి పై ఒక్కరు కావాలని నిందలు వేసి రాజకీయాలను నాశనం చేసుకోవద్దు అన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలకు హాజరు కానున్న చిన్నారెడ్డి

**వనపర్తి తరంగాలు**



వనపర్తి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రెండు గంటలకు వనపర్తి లోని యాదవ భవనంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి,AIPC స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్య రెడ్డి హాజరవుతారని పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## చందాపూర్ గ్రామంలో ఘనంగా బోనాల పండగ

**-పాల్గొన్న సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్**



**వనపర్తి తరంగాలు**

వనపర్తి జిల్లా చందాపూర్ గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాల పండుగను గ్రామస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు.అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ఆవుల చంద్రశేఖర్, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# ఉద్యోగార్థులకు ఆపిల్ ఆఫర్..
# ఏడు నెలల్లో ఆరు లక్షల కొలువులు



కరోనా మహమ్మారి తర్వాత గ్లోబల్ కార్పొరేట్ సంస్థలు.. చైనాలో తమ వస్తువుల తయారీని తగ్గించేస్తున్నాయి. అందులో గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ కూడా చేరింది. చైనాలో ఐ-ఫోన్లు, ఇతర ఆపిల్ ఉత్పత్తి తగ్గించాలని ఆపిల్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో తమ ఆపరేషన్స్ విస్తరించడం ద్వారా వచ్చే మార్చి నెలాఖరు నాటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆరు లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఆపిల్ సంకేతాలిచ్చింది. వాటిలో రెండు లక్షల పత్యక్ష ఉద్యోగాలు ఉంటాయి. అందులోనూ మహిళా ఉద్యోగుల వాటా 70 శాతం ఉంటుంది. ఇప్పటికే భారత్‌లో ఆపిల్ ఐ-ఫోన్ల తయారీ సంస్థలు - ఫాక్స్ కాన్, విస్ట్రన్ (ప్రస్తుతం టాటా ఎలక్ట్రానిక్స్), పెగాట్రాన్ కలిసి 80,872 ఉద్యోగాలు కల్పించాయి. టాటా గ్రూప్, సాల్ కాంప్, మదర్సన్, ఫాక్స్ లింక్ (తమిళనాడు), సన్ ఉడా (ఉత్తరప్రదేశ్), ఏటీఎల్ (హర్యానా), జాబిల్ (మహారాష్ట్ర) సంయుక్తంగా సుమారు 84 వేల ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తాయని ఆపిల్, దాని సప్లయర్లు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలిపాయి. ఇటీవలి కాలంలో భారీగా బ్లూ కాలర్స్ ఉద్యోగాలు కల్పించిన ఏకైక సంస్థగా ఆపిల్ నిలిచింది. ప్రత్యేకించి మహిళలు, టెక్నాలజీ రంగంలో కొత్తగా వచ్చే వారికి ఆపిల్, దాని ఐ-ఫోన్ల తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి 2020లో కేంద్రం ప్రకటించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకం కింద ఆపిల్, దాని ఐ-ఫోన్ల తయారీ సంస్థలు 1.65 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాయని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి తెలిపారు. తమిళనాడులోని హొసూర్ లోని టాటా గ్రూప్ అనుబంధ విస్ట్రన్ సుమారు 50 వేల మంది ఓవర్ టైం ఉద్యోగులను నియమించుకోవాలని ప్లాన్ చేసుకుంది. అక్టోబర్ నుంచి ఐ-ఫోన్ల తయారీ ప్రారంభం అవుతుంది.

## యూజర్లకు షాకిచ్చిన యూట్యూబ్.. ప్రీమియం ఛార్జీలు పెంపు




ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ సంస్థ యూట్యూబ్ భారత్‌లో ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరలను పెంచింది. దాంతో ప్రకటనలు లేకుండా కంటెంట్ వీక్షించేందుకు తీసుకొచ్చిన ఈ సదుపాయం పొందాలంటే ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సిందే. ఫ్యామిలీ, స్టూడెంట్, వ్యక్తిగత ప్లాన్ అన్నింటి ధరలను యూట్యూబ్ సవరించింది. కొత్త ధరలు కంపెనీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.


యూట్యూబ్ వ్యక్తిగత ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధర నెలకు రూ.149గా నిర్ణయించింది. ఇంతకుముందు ఈ ధర రూ.129గా ఉండేది. గతంలో రూ.189గా ఉన్న ఫ్యామిలీ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ధరను ప్రస్తుతం రూ.299కి పెంచింది. ఫ్యామిలీ ప్లాన్ తీసుకుంటే కుటుంబంలోని ఐదుగురు ప్రీమియం ప్రయోజనాలు పొందవచ్చు. ఇక ప్రీమియం స్టూడెంట్ ప్లాన్ ధరను రూ.79 నుంచి రూ.89కి పెంచింది. ప్రీపెయిడ్‌తోపాటు రెన్యువల్ సబ్‌స్క్రిప్షన్ ధరలను కూడా వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ సవరించింది. వ్యక్తిగత ప్రీపెయిడ్ ప్లాన్ ధర నెలకు రూ.159కి సవరించింది. గతంలో ఈ ధర కేవలం రూ.139గా ఉండేది. ఇక వ్యక్తిగత త్రైమాసిక ప్లాన్ ధరను రూ.399 నుంచి రూ.459కి సవరించింది. ఇక వార్షిక ప్లాన్‌ను రూ.1290 నుంచి రూ.1490కి పెంచేసింది. అంటే ఏకంగా రూ.200 అధికం. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకొనేందుకు యూట్యూబ్ 30 సెకండ్ల పాటు అన్‌స్కిప్పబుల్ యాడ్స్‌ని ప్రసారం చేస్తుంది. ఈ యాడ్స్ ప్రసారాన్ని యూట్యూబ్ చాలాకాలం క్రితమే తీసుకొచ్చింది. అయితే ఈ యాడ్స్ లేకుండా వీడియోలు చూడాలనుకునే వారికి కొంత రుసుము చెల్లిస్తే ప్రీమియమ్ సబ్‌స్క్రిప్షన్ పొందే అవకాశాన్ని కల్పించింది. ఇప్పుడు ఆ రుసుములనే సవరించింది.

## వివో నుంచి మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ వివో టీ3 ప్రో 5జీ.. ఇవీ డిటెయిల్స్..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 ప్రో 5జీ ఫోన్ ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ప్రాసెసర్ తో వస్తోందీ ఫోన్. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్, 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో 6.77 అంగుళాల 3డీ కర్వ్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 4500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో వస్తోంది. ఇంతకు ముందే భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన వివో టీ3 5జీ, వివో టీ3 లైట్, వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్లతో వివో టీ3 ప్రో 5జీ ఫోన్ జత కలిసింది. వివో టీ3 ప్రో 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. సెప్టెంబర్ మూడో తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్ కార్ట్, వివో ఇండియా వెబ్ సైట్లలో అందుబాటులో ఉంటుంది. ఎమరాల్డ్ గ్రీన్, శాండ్ స్టోన్ ఆరెంజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. వివో టీ3 ప్రో 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.77 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2392 పిక్సెల్స్)0 3డీ కర్వ్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) సపోర్ట్, 8-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. వివో టీ3 ప్రో 5జీ ఫోన్ 80 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.4, జీపీఎస్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం ఇన్ డిస్ ప్లే ఆప్టికల్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది.

# హైదరాబాద్‌ను మిస్ అవుతున్నా..
## వార్నర్ ఇన్‌స్టా స్టోరీ వైరల్




ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కు భారత దేశంతో విడదీయలేని అనుబంధం ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తో కోట్లాది మందికి చేరువైన డేవిడ్ భాయ్‌కు తెలుగు నేల అంటే ఎనలేనిన ప్రేమ. ముఖ్యంగా హైదరాబాద్ అంటే చెప్పలేనంత ఇష్టం. ఆ ఇష్టాన్ని వార్నర్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా బయటపెట్టాడు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో చారిత్రక కట్టడమైన చార్మినార్ ఫొటో పెట్టిన అతడు 'నా ఫేవరెట్ ప్రదేశాన్నిమిస్ అవుతున్నా' అంటూ క్యాప్షన్ రాశాడు. దాంతో, ఆ పోస్ట్ చూసిన వాళ్లంతా నిజమే.. డేవిడ్ భాయ్‌కు హైదరాబాద్‌తో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఐపీఎల్‌లో ఓపెనర్‌గా, కెప్టెన్‌గా వార్నర్ హిట్ కొట్టాడు. అంతేకాదు సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 2016లో డేవిడ్ భాయ్ చాంపియన్‌గా నిలిపాడు. ఆ తర్వాత ఫ్రాంచైజీతో పొసగక అతడు వేలానికి వెళ్లాడు. ప్రస్తుతం వార్నర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. మైదానంలో వార్నర్ ఆడుతుంటే ఎంత మజా ఉంటుందో.. అతడి ఇన్‌స్టాగ్రామ్, టిక్ టాక్ వీడియోలు కూడా అంతే మజాగా ఉంటాయి. కరోనా, లాక్‌డౌన్ సమయంలో వార్నర్ కుటుంబంతో కలిసి టిక్‌టాక్ వీడియోలతో ఎంతగా అలరించాడో తెలిసిందే. బాలీవుడ్, టాలీవుడ్ పాటలకు లిప్ సింక్ ఇస్తూ.. పాపులర్ సినిమాల్లోని పాటలకు డాన్స్ చేస్తూ ఈ ఆసీస్ బ్యాటర్ చేసిన హంగామాను ఎవరూ మర్చిపోలేరు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు.. వరల్డ్ కప్ ట్రోఫీతో వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో అన్ని ఫార్మట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డు బద్దలు కొట్టాడు. ప్రస్తుతానికి వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. మరో విషయం ఏంటంటే.. వార్నర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

## పంత్‌కు ఆ 90 వేలు ఇచ్చేస్తున్నా'.. ఇంజనీరింగ్ స్టూడెంట్



భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఆటే కాదు మనసు కూడా బంగారమే. కష్టాల్లో ఎవరున్నా సరే చలించిపోయే పంత్ వెంటనే తనకు తోచిన సాయం చేస్తుంటాడు. అలా ఈ డాషింగ్ బ్యాటర్ ఓ ఇంజనీరింగ్ విద్యార్థికి రూ.90 వేలు ఇచ్చాడు. అంతేకాదు 'నీ లక్ష్యాలను మర్చిపోకు. నీ కోసం దేవుడు ఎల్లప్పుడు మంచి ప్రణాళికలే వేస్తాడు' అని ధైర్యం చెప్పాడు. అయితే.. సదరు విద్యార్థి ఆ డబ్బులను మళ్లీ భారత స్టార్‌కు తిరిగి ఇచ్చేయనున్నాడు. ఎందుకో తెలుసా..? సదరు ఇంజనీరింగ్ విద్యార్థి ఐపీఎల్ బెట్టింగ్ ఆడి రూ.90 వేలు కోల్పోయాడు. ఈ విషయాన్ని స్వయంగా అతడే తన సోషల్‌మీడియా పోస్ట్‌లో వెల్లడించాడు. దాంతో, ఆన్‌లైన్‌లో అతడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. 'పంత్‌ను నువ్వు మోసం చేశావు' అంటూ అందరూ అతడిని తిట్టిపోశారు. దాంతో, బుద్ధి వచ్చిన ఆ ఇంజనీరింగ్ స్టూడెంట్ పంత్‌కు ఆ రూ.90 వేలు ఇచ్చేయాలని డిసైడ్ అయ్యాడని టాక్.కెరీర్ ప్రశ్నార్థకం ఒండేండ్ల క్రితం జరిగిన కారు ప్రమాదం పంత్ కెరీర్‌ను ప్రశ్నార్థకం చేసింది. అయితే.. ఆ యాక్సిడెంట్ నుంచి మృత్యుంజయుడిలా బయటపడిన పంత్ మోకాలి సర్జరీ తర్వాత బెంగళూరులోని ఎన్‌సీఏ లో కోలుకున్నాడు. కఠోర వ్యాయమాలు, నెట్స్‌లో గంటలకొద్దీ చెమటోడ్చిన అతడు ఎట్టకేలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సాధించాడు. అలా ఏడాదిన్నర తర్వాత ఐపీఎల్ 16వ సీజన్‌తో క్రికెట్‌లో పంత్ పునరాగమనం చేశాడు.ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడిన అతడు పొట్టి వరల్డ్ కప్ స్క్వాడ్‌కి ఎంపికయ్యాడు. జూన్‌లో అమెరికా, కరీబియన్ గడ్డపై జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో తనదైన మెరుపు ఇన్నింగ్స్‌లతో ఈ డాషింగ్ బ్యాటర్ ఆకట్టుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో పంత్ ఫ్రాంచైజీ మారనున్నాడని సమాచారం. రెండు సీజన్లలో ఢిల్లీని నడిపించిన ఈ లెఫ్ట్ హ్యాండర్ టైటిల్ కలను నిజం చేయలేకపోయాడు. అందుకని ఢిల్లీ యాజమాన్యం అతడిని వదిలేసేందుకు సిద్ధమైందని విశ్వసనీయ వర్గాల భోగట్టా. అదే జరిగితే మెగా వేలానికి ముందే పంత్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరే అవకాశముంది అనే వార్తలు వినిపిస్తున్నాయి.

## స్పోర్ట్స్

## మహిళల టీ20 వరల్డ్‌కప్ జట్టును ప్రకటించిన బీసీసీఐ..

### - హర్మన్ ప్రీత్‌కు సారథ్య బాధ్యతలు




ఐసీసీ మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో ఆడబోయే.. భారత జట్టు ను ఇవాళ బీసీసీఐ ప్రకటించింది. భారత బృందానికి హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్య బాధ్యతలు చేపట్టనున్నది. 9వ ఎడిషన్‌కు చెందిన వరల్డ్‌కప్ .. ఈసారి యూఏఈలో జరగనున్నది. టీ20 వరల్డ్‌కప్‌కు ఎన్నికైన ప్లేయర్లలో స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తికా భాటియా, పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాలన్ హేమలత, ఆషా శోభనా, రాధా యాదవ్, శ్రేయాంక్ పాటిల్, సజనా సజీవన్ ఉన్నారు.టీ20 ప్రపంచకప్-2024 సవరించిన షెడ్యూల్‌ను ఐసీసీ సోమవారం విడుదల చేసింది. అక్టోబర్ 3 నుంచి 20 దాకా దుబాయ్, షార్జా వేదికలుగా జరగుబోయే ఈ మెగా టోర్నీలో భారత్.. అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్ ద్వారా టైటిల్ వేటను ఆరంభించనుంది. దాయాది పాకిస్థాన్‌తో 6న తలపడనుంది. గ్రూపు దశలో టీమ్ఇండియా.. 9న శ్రీలంకతో 13న ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. పది జట్లను రెండు గ్రూపులుగా విభజించగా గ్రూప్-ఏలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక ఉండగా గ్రూప్-బీలో దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. గ్రూప్ దశలో టాప్-2లో నిలిచిన నాలుగు జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.

MOVIES TIME

బుధవారం 28, ఆగష్టు 2024

తరంగాలు




# సీక్వెల్‌కు ఈగ ఉంటే చాలు

## నానితో దర్శకుడు రాజమౌళి సరదా కామెంట్

విజువల్ వండర్ అనే పదానికి టాలీవుడ్‌లో అసలైన అర్థం చెప్పిన చిత్రం 'ఈగ'.. పెద్ద హీరోలతోనే కాదు.. చిన్న ఈగతోనూ సినిమా తీసి బాక్సాఫీసు దగ్గర రికార్డులు సృష్టించొచ్చని నిరూపించారు దర్శకుడు రాజమౌళి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ గురించి నాని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళికి తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను పంచుకున్నారు. 'నేను విజయేంద్ర ప్రసాద్ సర్‌ని ఎప్పుడూ 'ఈగ' సీక్వెల్ గురించి అడగలేదు. కానీ, రాజమౌళితో దీని గురించి సరదాగా చర్చించాను. 'ఈగ 2' చేస్తానన్నారు కదా.. ఇది ఎప్పుడు మొదలుపెడదామని అడిగాను. అప్పుడు దానికి ఆయన.. 'మేము ఈగ 2' చేసినా నీతో అవసరం లేదు. ఈగ ఉంటే చాలు. అదే సీక్వెల్‌లో తిరిగి వస్తుంది' అని చెప్పారు. 'ఈగ' సినిమా చేయాలనే ఆలోచన రావడమే చాలా గొప్ప విషయం. రాజమౌళి ధైర్యానికి మెచ్చుకోవాల్సిందే. ఆయనకు దీని సీక్వెల్ గురించి ఆలోచన వచ్చినప్పుడు కచ్చితంగా ఆ పనులు ప్రారంభిస్తారని నేను అనుకుంటున్నా. అదే జరిగితే మరో అద్భుతమైన చిత్రంతో ప్రపంచాన్ని ఆకర్షిస్తారు' అంటూ దర్శకధీరుడిపై ప్రశంసలు కురిపించారు. నాని, సమంత ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన 'ఈగ' బాక్సాఫీసు వద్ద ఘన విజయం అందుకుంది. సుదీప్ విలనిజం ఎంతగానో ఆకట్టుకుంది. 2012లో విడుదలైన ఈ సినిమా 2 జాతీయ అవార్డులు, 3 సైమా అవార్డులు, 5 సౌత్ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం' అంటూ సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు

# బాలీవుడ్ నుంచి శోభితకు ప్రత్యేక సాంగ్ ఆఫర్

## వెడ్డింగ్ ఫిక్స్‌తో ..అంగీకరిస్తుందా అన్న చర్చ



మరో కొద్ది రోజుల్లో బాలీవుడ్ బ్యూటీ, తెలుగు సోయగం శోభిత దూళిపాళ్ల అక్కినేని వారి ఇంట అడుగుపెట్టబోతున్నది. ఇప్పటికే ఎంగేజ్‌మెంట్ పూర్తి చేసుకున్న నాగ చైతన్య, శోభిత జంట మరో రెండు మూడు నెలల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం తమ సినిమా షూటింగ్‌లను కానిచ్చేస్తున్నారు. నాగ చైతన్య తండేల్ సినిమా షూటింగ్ బిజీలో ఉండగా శోభిత సితార అనే ఓ హిందీ చిత్రంలో నటిస్తోంది. అయితే తాజాగా శోభితకు బాలీవుడ్ ప్రోడక్షన్ హౌజ్ నుంచి ఓ బంఫరాఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. షారుఖ్‌ఖాన్, రణ్ వీర్ సింగ్ వంటి అగ్ర హీరోలు నటిస్తున్న డాన్3 సినిమాలో ఓ ప్రత్యేక పాట కోసం మూవీ మేకర్స్ శోభితను సంప్రదించినట్లు బాలీవుడ్ కోడై కూస్తోంది ఈ విషయమై ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా ముగిసినట్లు తెలుస్తోంది. అయితే శోభిత ఇప్పటి వరకు తన సినీ కెరీర్‌లో ఒక్క ఐటెం సాంగ్ కూడా చేయలేదు. ఈమధ్యే నాగ చైతన్యతో పెళ్లికి సిద్ధమైన శోభిత మరి ఈ ఐటం సాంగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా, ఇస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. మరి కోద్ది రోజుల్లో అధికార ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇదిలాఉండగా గతంలో నాగ చైతన్య, సమంత పెళ్లి తరువాత అక్కినేని ఫ్యామిలీ ఆమె కెరీర్ విషయంలో ఫుల్ ఫ్రీడమ్ ఇవ్వగా నాగ చైతన్య సమంతను బాగా ప్రోత్సహించాడు. ఆ క్రమంలో సమంత ఒకటి రెండు బోల్డ్ రోల్స్ చేసింది. దీంతో అవే వారి మధ్య విభేదాలకు కారణమనే ప్రచారం కూడా నడిచింది. ముఖ్యంగా ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ వారి విడాకులకు ప్రధాన కారణమన్న వార్తలు కూడా అప్పట్లో బాగా హల్‌చల్ చేశాయి. అదే నిజమన్నట్లుగా చైతన్యతో కలిసి విడాకుల ప్రకటన జరిగిన నెలలోపే పుష్ప సినిమాలో సమంత గాటు ఐటెం సాంగ్ కూడా చేసింది. అదంతా ఇప్పుడు గతం అనుకుంటే కొద్దిరోజుల క్రితమే నాగచైతన్య ,శోభిత ల ఎంగేజ్మెంట్ జరగగా రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లానింగ్ జరుగుతున్నట్లుగా సమాచారం. మరి ఈ పెళ్లయ్యాక అక్కినేని ఫ్యామిలీ సమంతకు ఇచ్చినట్టుగానే శోభిత సినిమాల్లో నటించడానికి ఒప్పుకుంటారా అనేది వంద డాలర్ల ప్రశ్నలా ఉంది. ఎదయితే సమంత చైతన్య విడాకుల విషయంలో ప్రముఖంగా వినిపించిన బోల్డ్ రోల్స్‌ను శోభితా తన కెరీర్ ముందు నుంచి పోషిస్తూ మంచి పేరు తెచ్చుకుంది. మరి ఇప్పుడు దర్శకుడు ఫరాన్ అక్తర్ డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తోంది. మరీ ఈ ఛాన్స్ ను శోభితా ఉపయోగించుకుంటుందా.. శోభితకు ఫ్యామిలీ నుంచి సపోర్ట్ లభిస్తుందా అనే ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో తెగ నడుస్తోంది.



# నా జర్నీ ఇప్పుడే మొదలయ్యింది

## మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే

కొన్ని రోజులుగా నెట్టింట మార్మోగుతున్న పేరు భాగ్య శ్రీ బోర్సే .ఇటీవలే మాస్ రవితేజ-హరీష్ శంకర్‌కాంబినేషన్‌లో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. సినిమా విడుదల కాకముందే ఏదో ఒక స్టిల్‌తో నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. సినిమా హిట్టా.. ఫట్టా అనేది పక్కన పెడితే..


తెలుగులో ఇది మొదటి సినిమా కాబట్టి నటిగా తన ఫీలింగ్‌ను అందరితో షేర్ చేసింది. మీ అమ్మాయిపై మీరంతా చూపిస్తున్న ప్రేమ ఊహించలేనిది. నా ప్రయాణం కేవలం ఇప్పుడే మొదలైంది. నా నెక్ట్స్ చాప్టర్‌ను మీతో పంచుకునేందుకు వేచి ఉండలేకపోతున్నా.. అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది భాగ్య శ్రీ బోర్సే. మొత్తానికి భాగ్య శ్రీ బోర్సే సక్సెస్‌ఫుల్‌గా జర్నీ సాగించాలంటే హిట్టు, ప్లాపులను ఒకేలా స్వీకరించాలంటూ చెప్పకనే చెబుతోంది. ఈ భామ ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ 12 చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న చిత్రంలో కూడా ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. వీటిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# బెంగాల్లోనూ కాస్ట్ కౌచింగ్



## దర్యాప్తు చేపట్టాలన్న బెంగాలీ నటి రితాభరీ చక్రవర్తి

మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక సంచలనం సృష్టిస్తోంది. దాంతో పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపుల గురించి బహిరంగంగా వెల్లడిస్తున్నారు. ఈ తరుణంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై దర్యాప్తు చేపట్టాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీని నటి రితాభరీ చక్రవర్తి కోరారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఇక్కడ కూడా జస్టిస్ హేమా కమిటీ వంటి దానిని ఏర్పాటు చేసే దిశగా కృషి చేయాలని అభ్యర్థించారు. రితాభరీ.. బెంగాలీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటి. లైంగిక వేధింపుల కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని తన పోస్టులో పేర్కొన్న ఆమె.. దీదీని ట్యాగ్ చేశారు. తనతో పాటు తనతోటి వారికి కొందరు నటులు, దర్శకనిర్మాతల చేతిలో భయానక అనుభవాలు ఎదురయ్యాయని తెలిపారు. అయితే ఆమె ఎవరి పేరును ప్రస్తావించలేదు. ఇలా వేధింపులకు పాల్పడిన ఆ వ్యక్తులు.. బెంగాల్ హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా జరుగుతోన్న నిరసనల్లో ఎలాంటి సిగ్గులేకుండా పాల్గొనడం ఆశ్చర్యపరిచిందన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ కొన్నేళ్లపాటు శ్రమించి ఒక నివేదిక రూపొందించింది. ఇందులో ఎన్నో షాకింగ్ విషయాలు వెలుగుచూశాయి. ఆ సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతిక రంగంలో మహిళల భాగస్వామ్యం తదితర అంశాలను అధ్యయనం చేసిన కమిటీ.. కాస్టింగ్ కౌచ్ మొదలు వివక్ష వరకు మాలీవుడ్‌లో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. హేమ కమిటీ రూపొందించిన నివేదిక అంతటా చర్చకు దారితీసింది.



# జాతకం మారిపోయింది..

## ప్రియాంక చోప్రాను అధిగమించిన శ్రద్ధాకపూర్

ప్రస్తుతం హిందీ చిత్రసీమలో కథానాయిక శ్రద్ధాకపూర్ పేరు మార్మోగిపోతున్నది. ఇటీవల విడుదలైన 'స్త్రీ-2' చిత్రంతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది భామ. దాదాపు 400కోట్లకుపైగా వసూళ్లతో ఈ సినిమా బాక్సాఫీస్ రేసులో దూసుకుపోతున్నది. ఇందులో శ్రద్ధాకపూర్ నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ విజయంతో ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది శ్రద్ధాకపూర్. ఇప్పటివరకు ఆమె నటించిన సినిమాల మొత్తం వసూళ్లు 1603 కోట్లను దాటాయి. దీంతో ఈ భామ అగ్ర కథానాయిక ప్రియాంక చోప్రాను అధిగమించింది.బాలీవుడ్ హీరోయిన్స్ లైఫ్‌టైమ్ కలెక్షన్స్ జాబితాలో 3195 కోట్లతో దీపికా పదుకోన్ అగ్రస్థానంలో ఉండగా కత్రినాకైఫ్, కరీనాకపూర్, అలియాభట్ ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. 'స్త్రీ-2' వసూళ్లతో శ్రద్ధాకపూర్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకుంది. మరో విశేషం ఏమిటంటే..ఇప్పటివరకు బాలీవుడ్ ఖాన్‌త్రయం అమీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, షారుఖ్‌ఖాన్ చిత్రాల్లో కథానాయికగా నటించకుండానే ఆమె ఈ ఫీట్‌ను సాధించడం విశేషం. కథాంశాల ఎంపికలో వైవిధ్యం, ఇండస్ట్రీలో వివాదాలకు దూరంగా క్లీన్ ఇమేజ్ కలిగి ఉండటం శ్రద్ధాకపూర్‌కు సానుకూలాంశాలుగా మారాయని, భవిష్యత్తులో ఆమె బాలీవుడ్‌లో అగ్ర తారగా నిలవడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**